# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-ఆసిఫాబాద్-మంచిర్యాల

మంగళవారం | 21 | ఏప్రిల్ | 2026 | పేజీలు 14 | www.manamepaper.com


## విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం



2లో..

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్20 (మనం ప్రతినిధి ) :** విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



2లో..

**రాజన్న సిరిసిల్ల , ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి ) :** విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ..

## ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి
- వీసీకి హాజరైన కలెక్టర్ చిత్రామిశ్రా




2లో..

**కరీంనగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం, హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బీఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా నిర్వహిస్తున్నామని లక్ష్యసాధనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

2

## సంక్షేమ వసతి గృహాలను కొంకొత్తగా తీర్చిదిద్దండి

- సంక్షేమవారం ఇందుకు మంచి అవకాశం
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



## విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

అధికారులు సూపర్వైజర్లకు తగిన సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్డీవోలు మహేశ్వరు రమేష్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కోసం కేంద్ర మంత్రికి,మేయర్ కు ఆహ్వానం అందించిన గ్రామస్తులు

శంకరపట్నం ఏప్రిల్ 19 ( మనం న్యూస్) గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ శివ పంచాయతన సహిత శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి తప్పక హాజరు కావాలని, గ్రామస్తులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కులగాని శ్రీనివాస్ ను మర్యాదపురం కలిసి ఆహ్వానం అందించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని పాపయ్యపల్లి గ్రామంలో నూతనముగా నిర్మాణము చేసిన శ్రీ శివ పంచాయతన సహిత శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మే1 కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కుల గాని శ్రీనివాస్ ను మర్యాదపూర్వ కలిసి ఆహ్వాన పత్రాలు అందజేశామని, గ్రామంలో తాగునీటి సమస్య కోసం మంత్రికి విన్నవించగా బోర్ బావి మంజూరు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని, తమ విన్నపాన్ని మన్నించి, మంత్రి సంజయ్ కుమార్ మేయర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి తప్పక స్వామివారి పూజా కార్యక్రమంలో హాజరై ప్రజల సుఖ సంతోషాల కోసం, దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, హామీ ఇచ్చినట్లు అనిల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

మొదటి పేజీ తరువాయి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్య శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద నిర్వహిస్తున్నారని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. మెనూ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ తదితర వసతులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

### ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కూరగాయలు, పండ్లు స్వచ్ఛంగా ఉండేలా .. పోషక విలువలు ఉండేలా ఫ్రీజర్లు అందించామని తెలిపారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు,విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


## సంక్షేమ వసతి గృహాలను కొంకొత్తగా తీర్చిదిద్దండి

కరీంనగర్ ఏప్రిల్ 20 ( మనం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను కొంకొత్తగా తీర్చిదిద్దాలని, ఇందుకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వార్డెన్లు ఇతర అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. సోమవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వార్డెన్లు డిప్యూటీ వార్డెన్లు రీజినల్ కోఆర్డినేటర్లతో పాటు ఇతర సిబ్బందితో హాస్టళ్ల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రారంభమైన సంక్షేమవారం విజయవంతం పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వారాన్ని ప్రతి వసతి గృహంలో వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా వసతి గృహాల రూపురేఖలు మార్చాలని సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. తాగునీటి సమస్యతో పాటు ఇతరత్ర సమస్యలున్న వాటి పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. బాలికల వసతి గృహాల్లో సీసీ కెమెరాల పనితీరు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. లేనిచోట సిసి కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్వో ప్లాంట్ల పనితీరును పర్యవేక్షించాలని సరిగా లేని చోట మరమ్మతులు చేయించాలన్నారు. విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. హాస్టల్ వసతి గృహాల సముదాయంలో ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. లీకేజీ లేకుండా ఫ్లోరింగ్ చక్కగా ఉండేలా చూసుకోవాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వార్డెన్లు విధులను బాధ్యత యుతంగా నిర్వర్తించాలన్నారు. మండల స్థాయిలో మండలానికి ఒక అధికారిని సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు నియమిస్తున్నామని పేర్కొన్నారు. హాస్టల్ల పనితీరుపై ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేస్తారని తెలిపారు. రాత్రి వేళల్లో హాస్టల్ వార్డెన్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే



అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు దోమల బెడద లేకుండా తలుపులు కిటికీలకు మెస్ డోర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్తుకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టాయిలెట్స్ వాష్రూమ్స్ కు డోర్లు లేని చోట డోర్లు ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు శానిటేషన్ సిబ్బందితో క్లీనింగ్ చేయించాలన్నారు. వసతి గృహాల్లో సరైన కాంపౌండ్ వాల్ లేని చోట వెంటనే నిర్మించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి మెనూ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వము సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సౌకర్యాలు వసతుల కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హాస్టల్ సిబ్బంది రాత్రివేళ అప్రమత్తంగా ఉంటూ విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. కిచెన్ స్టోర్ రూముల్లో మంచి వాతావరణం నెలకొనేలా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. కాలపరిమితి ముగిసిన సరుకులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎక్స్పైరీ అయిన సరుకులను వాడవద్దని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ వసతి గృహాలకు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సోషల్ వెల్ఫేర్ ఇంచార్జ్ డిడి తిరుపతిరావు డిపిఓ జగదీశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ డిటిడివో సంగీత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వార్డెన్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వేల మంది అనుచరులతో బిఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి






జగిత్యాల, ఏప్రిల్ 20 ( మనం ప్రతినిధి ) : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి అసెంబ్లీ టైగర్ గా పిలవబడే టి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లో చేరారు. సోమవారం జగిత్యాల మినీ స్టేడియంలో నిర్వహించిన ప్రజా కెసిఆర్ ఆశీర్వాద భారీ బహిరంగ సభలో అయనతో పాటు వేల మంది అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ స్వయంగా పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఉమ్మడి కరీంనగర్ లో రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న జీవన్ రెడ్డి చేరికతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణ లో పార్టీ కి బలం చేకూరినట్టుందన్నారు. ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున జీవన్ రెడ్డి అనుచరులు బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ ప్రయాణం ఒక మలుపు తిరిగిందని నాలుగు దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన తనకు గత 20 నెలలుగా మానసిక శోభ,వివక్ష మాత్రమే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీవిత చామరాంకంలో ఈ అవమానాలు భరించలేక రాష్టానికి పట్టిన శని వదలాలనే ఉద్దేశం తోనే పార్టీ మారనే తప్ప పదవులకోసం కాదని అన్నారు.

### రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసిన జీవన్ రెడ్డి

మేడిగడ్డ పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా రేవంత్ రెడ్డి రాద్ధాంతం చేస్తున్నాడని, నిర్మాణదశలో ఉన్న ఎస్ ఎల్ బి సీ కూలీ 8 మంది చనిపోతే కానీసం మృతదేహాలను కూడా బయటకు తీయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఎగ్గిట్టారని, తులం బంగారం ఇవ్వాల్సివస్తుందనే నేపంతో కల్యాణలక్ష్మి పథకాన్ని ఎత్తేశారని మండి పడ్డారు. కెసిఆర్ తో తనకు విద్యార్థి దశ నుండే అనుబంధం ఉందని ఈ కష్ట కాలంలో నాకు కెసిఆర్ అండగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ దూర ద్రుష్టితోనే జగిత్యాల జిల్లా ఏర్పడిందన్నారు మెడికల్ కాలేజీ, బోర్నపెల్లి బ్రిడ్జి,గురుకుల పాఠశాల అందుబాటులోకి వచ్చాయాన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన ఘనత కేసీఆర్ దే అన్నారు.


# రైతు సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం



గంగాధర, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచులు, కాదరి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, రెండ్ల శ్రీనివాస్, బాస వేణి శ్రీనివాస్, తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల పల్లె పాఠశాలలో బడిబాట

మంథని ఏప్రిల్20 (మనం న్యూస్) మంథని మండలంలోని శ్రీరాములపల్లి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలోకి ప్రవేశిస్తుండడంతో శ్రీరాములపల్లి పాఠశాలలో అసలు విద్యార్థులే లేని పరిస్థితి తలెత్తబోతున్న విషయాన్ని గమనించిన జడ్పీహెచ్ఎస్ ఆరెంద పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలను కాపాడుకునేందుకు మూతపడకుండా ఉంచేందుకు గాను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామ సర్పంచ్ నాగుల శారద-రాజయ్య తోపాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులను కలుపుకొని శ్రీరాములపల్లి గ్రామం మొత్తంలో పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి పాఠశాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అందరి ఇండ్లకు తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా కార్యక్రమాలు,వాటిని వినియోగించుకోవలసిన విధానాన్ని వివరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాల మూతపడకుండా ఉండేందుకుగాను కనీసం 20 మంది పిల్లలను పాఠశాలలో చేర్చాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఉచిత మధ్యాహ్న భోజనం,ఉచిత యూనిఫారం,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత




వర్క్ పుస్తకాలు,ఉచిత నోటు పుస్తకాలతో పాటు అనేక ఉచిత కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలో అమలు చేస్తున్నదని,తద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన అనేక పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయని చెప్తూ రాబోయే విద్యా సంవత్సరంలో శ్రీరాములపల్లి పాఠశాల మూతపడకుండా తగినన్ని అడ్మిషన్లను చేర్చే దిశగా గ్రామస్తులంతా కృషి చేయాలని,దీనికి ప్రజాప్రతినిధులైన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, శ్రీరాములపల్లి ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ అధ్యక్షుడిగా రావుల సతీష్



మంథని ఏప్రిల్20 (మనంన్యూస్) : విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ అధ్యక్షుడిగా మంథని పట్టణానికి చెందిన రావుల సతీష్ ఎన్నికయ్యారు. గోదావరిఖనిలోని శారదా నగర్ విశ్వహిందూపరిషత్ భవన్ లో పెద్దపల్లి జిల్లా విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన అభ్యాస వర్గ కార్యక్రమంలో మంథని ప్రకండ అధ్యక్షులు,మిగిలిన బాధ్యులను తెలంగాణ ఉపాధ్యక్షులు న్యాలకొండ భాస్కర్ రావ్,కరినగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ ప్రకటించారు. మంథని ప్రకండ ఉపాధ్యక్షులు గా మదాడి నరేందర్ రెడ్డి,బోట్ల ఆంజనేయులు, దొరగోర్ల రవీందర్, సత్సంగ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా,ప్రధానకార్యదర్శిగా వడ్లకొండ శ్రావణ్, సహ కార్యదర్శులుగా గుండా శ్రీనివాస్,కజ్జం శ్యామ్,సత్సంగ్ సేవా ప్రముఖ్ సాయ షణ్ముఖ,ప్రచార ప్రముఖ్ తూర్పాటి రాము,గ్గోరక్ష ప్రముఖ్ నూక శ్రీనివాస్, మందిర్మట్ ప్రముఖ్ మెడగొని రాజమౌళి గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూపరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా,జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం,జిల్లా సహ కార్యదర్శి అడిగొప్పుల రాజు,బజరంగదల్ జిల్లా సంయోజక్ సంపత్ పాల్గొన్నారు. ఈ బాధ్యతలకు సహకరించిన పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం,ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా లకు వారు ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలి

బుగ్గారం ఏప్రిల్ 20(మనం న్యూస్): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లోని విద్యార్థులు చిన్నతనం నుండి పోటీ తత్వం అలవరచుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఎంఈఓ ఆధ్వర్యంలో బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే పోటీ పరీక్షలలో పాల్గొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గోపులాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సిహెచ్ జైవంత్ ప్రథమ స్థానం, ప్రాథమిక పాఠశాల యశ్వంతరావుపేట కు చెందిన సి హెచ్. నిహాల్ ద్వితీయ స్థానం, రాజారాంపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన సి.హెచ్ ఆరాధ్య తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సీ ఆర్ పి పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు రఘునందన్, కృష్ణ కుమార్, కిషోర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు 2389రూపాయల మద్దతు ధర



చిగురుమామిడి ఏప్రిల్ 20 (మనం న్యూస్): ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,లంబాడిపల్లె, పీచుపల్లె గ్రామాల్లో సోమవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఎస్ఓ నర్సింగరావు,డిఎం రజనీకాంత్ లతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో క్వింటాలుకు 2389రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ,దళారుల బారిన పడకుండా రైతులను ఆదుకుంటోందని,నాణ్యమైన ధాన్యాన్ని సెంటర్లకు తరలించి మద్దతు ధరను పొందాలని చెప్పారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ తుందని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సెంటర్ ఇంచార్జ్ లకు సూచించారు.యుద్ధ ప్రాతిపదికన అన్ని గ్రామాల్లోని సెంటర్లను ప్రారంభిస్తామని వారు చెప్పారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,బోయిని రమేష్,పీచు సత్యనారాయణ రెడ్డి,డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకులు ఇనుగాల కిష్టారెడ్డి,చీల లక్ష్మారెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ కుతుబుద్దీన్,ఉపసర్పంచులు దెంచనోజు సదాచారి,నక్క ఓదెలు యాదవ్, పూదరి పరుశరాములు గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, పచ్చిమట్ల జగన్ గౌడ్,పోటు మల్లారెడ్డి,అచ్చ రవీందర్,పింగిలి సంపత్ రెడ్డి,బొట్టు సంపత్,నల్లాల మధుసూదన్ రెడ్డి,ఆది శ్రీకాంత్, మంద లక్ష్మణ్,బండి ఆదిరెడ్డి,మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, పచ్చిమట్ల లక్ష్మి,మహమ్మద్ రసూల్,సంజీవరెడ్డి,ఏఈఓ ఫర్విద్ మహమ్మద్,రైతులు, పలువురు వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి సామాజికవేత్త లచ్చన్న ఆహ్వానం

గంగాధర, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): హిందూ సమాజాన్ని ఐక్యపరచడం, సనాతన ధర్మాన్ని రక్షించడం, దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టడం కోసం హిందూ సమ్మేళ నాలు దేశవ్యాప్తంగా నిర్వహించ బడుతున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై, సామాజిక చైతన్యానికి తోడ్పడాలని నిర్వాహకులు పిలుపు నిస్తున్నారు.ఈ నెల 27న గంగాధర మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సామాజికవేత్త టి. యల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్నను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా లచ్చన్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లచ్చన్న మాట్లాడుతూ దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే హిందూ సమ్మేళనాల లక్ష్యమని, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సభ్యులు, టి యల్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



మంథని,ఏప్రిల్20 (మనం న్యూస్): జర్నలిస్టుల పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 975 అత్యధిక మార్కులు సాధించిన సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్-అనిత దంపతుల కుమార్తె పెండ్యాల.శ్రీనిధిని ప్రెస్ క్లబ్ మంథని సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి శ్రీనిధిని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంకరి కుమార్, పోతరాజు సమ్మయ్య లు మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జర్నలిస్టుల పిల్లలకు సూచించారు. మార్కులు కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు.మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శ్రీనిధి లాంటి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు ప్రముఖ పాత్ర పోషించారని వారిని కూడా అభినందిస్తున్నామన్నారు.శ్రీనిధి ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని అలవరచుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు,వారి కుటుంబాలు టెన్షన్ నుండి రిలీఫ్ అయి సరదాగా గడిపారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందించారు. అందరూ కలిసి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్,సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు,సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్,అంకరి ప్రకాష్,కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు,లక్కాకుల నాగరాజు,ఒజ్జల శ్రీనివాస్,బాసాని సాగర్,కేసారపు.రవి లతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు



చిగురుమామిడి ఏప్రిల్ 20 (మనం న్యూస్) : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు అవుతాయని,ఎవ్వరు అధైర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బొంగోని రజిత సంతోష్ గౌడ్ ల, గృహప్రవేశం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తాహాశీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 341ఇందిరమ్మ ఇండ్లకుగాను 288స్లాబ్ లెవల్లో ఉన్నాయని వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిర్లక్ష్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసుకుని ప్రభుత్వ అందించే ప్రోత్సాహాన్ని పొందాలన్నారు.త్వరలోనే అర్హులైన పేదలకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని,పార్టీలకతీతంగా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన పేదలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులను శాలువాలు కప్పి,నూతన వస్త్రాలను అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి,మహమ్మద్ కుతుబుద్దీన్,ఆలయ కమిటీ డైరెక్టర్ గందె రాజయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల శివకుమార్,కాంగ్రెస్ నాయకులు కక్కర్ల వెంకటేశం,నూనెగొప్పుల ఐలయ్య,ప్రశాంత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ప్రారంభం



రామడుగు ఏప్రిల్ 20(మనం న్యూస్) : రామడుగు మండలంలోని గుండి గోపాల్ రావు పేటలో సీనియర్ మెంటర్ పంజాల శ్రవణ్ గౌడ్ టాటా ఏఐజి నూతన బ్రాంచిని టాటా ఏఐజి జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, రీజనల్ మేనేజర్ వివేకానంద, సీనియర్ ఏరియా మేనేజర్ టేకుర్తి సంధ్య, ఏరియా మేనేజర్ దావు శేఖర్, సీనియర్ ఛానల్ సేల్స్ మేనేజర్ కరబూజ సతీష్ లు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో సీనియర్ మెంటల్ బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజల అవసరాల దృష్ట్యా దూర ప్రాంతం వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయదలుచుకున్నాము అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తూందని తెలిపారు. ఈరోజుల్లో ఆరోగ్య భీమా అనేది తప్పనిసరిగా మారిందని కరోనా తర్వాత అవగాహన పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ఆసుపత్రి ఖర్చుల నుండి రక్షణ కొరకు ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా అనేది తప్పనిసరి అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు మా కంపెనీ ఉపాధి కలిగిస్తూ, ఎన్నో కుటుంబాలకు ఆరోగ్య భీమాను అందిస్తూ మా సలహాదారులు వారి ఆర్థిక రక్షణకు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చిన పంజాల శ్రవణ్ గౌడ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పంజాల శేఖర్, మెంటర్లు గర్వంద మధుకర్, పైండ్ల శ్రీనివాస్, భీమా సలహాదారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన చాడ



చిగురుమామిడి ఏప్రిల్ 20 (మనం న్యూస్) : చిగురు మామిడిమండల పరిధిలోని, లంబాడి పల్లి గ్రామంలో ఇటీవల,వరి ధాన్యాన్ని తరలిస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ బోల్తాపడి సంఘటనలో మృతి చెందిన కిషన్ రెడ్డి కుటుంబ సభ్యుల్ని సోమవారం ఇందుర్తి మాజీ శాసనసభ్యులు అలాగే సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి సోమవారం పరామర్శించారు ,కిషన్ రెడ్డి మృతి, వారి కుటుంబాలకు తీరని లోటని పేర్కొన్నారు , ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వపరంగా మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు మంత్రితో మాట్లాడతామని చెప్పారు, అలాగే ముల్కనూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మర్రి కొమురయ్య తల్లి మర్రి పోచవ్వ, అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులనుచాడ పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు , భగవంతుడు వీరికి మనోధైర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు, ఈ పరామర్శ కార్యక్రమంలో లంబాడి పల్లి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందే చిన్న స్వామి, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేశం, సీతారాంపూర్,మాజీ సర్పంచ్ గోలి బాపిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కయ్యం వీరన్న, సిపిఐ నాయకులు కయ్యం తిరుపతి, సిపిఐ చిగురుమామిడి గ్రామ శాఖ సహాయ కార్యదర్శి అనువోజు జనార్ధన్, ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, మర్రి రవి, శ్రీను, కుంచం, లింగయ్య, బండారి రాజు, బూస ఐలయ్య, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# అభివృద్ధి పనులు 45 రోజుల్లో పూర్తి చేయాలి





పెద్దపల్లి, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి): 45 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా ఐ.టీ.ఐ. పునరుద్ధరణ పనులను , మార్కెట్ యార్డ్‌లో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఐటీఐ మరియు ఇండోర్ స్టేడియం పనులను వచ్చే 45 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పనుల అమలులో సమన్వయం పాటిస్తూ, అవసరమైన వనరులు సమయానికి అందుబాటులో ఉంచాలని, ఎటువంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు





ఓదెల ఏప్రిల్ 20,(మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం నుండి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గం కాటారంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు ఓదెల మండలం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని హరిపురం,బాయమ్మపల్లి,ఇందుర్తి,గుంపుల, గూడెం,పొత్కపల్లి తో పాటు పలు గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటోందన్నారు. ముఖ్యంగా రైతులకు రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం,యువతకు ఉపాధి అవకాశాలు,గ్రామీణాభివృద్ధి,మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన కొనసాగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని,ప్రజలందరూ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పడాల రాజు, గుండేటి ఐలయ్య యాదవ్, కంకణాల భాస్కర్ రెడ్డి,వినయ్,మండలంలోని వివిధ గ్రామాల నుండి సర్పంచులు,ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు,యువత,రైతులు,మహిళలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గన్నారు.

# బుగ్గారంలో బడిబాట




బుగ్గారం, ఏప్రిల్ 20(మనం న్యూస్): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి, వారి ఉజ్వల భవిష్యత్ ను తీర్చిదిద్దుతాం అంటూ బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని - విద్యార్థులతో ఉపాధ్యాయినీ - ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్ లు గల్లీ - గల్లీ కి వెళ్లి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, శిక్షణా నైపుణ్యం తో అనుభవం గల బోధనా టీచర్ల గూర్చి వివరించారు. బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటి ప్రతినిధులు, పూర్వ విద్యార్థి, సామాజిక కార్యకర్త, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వడ్లను మొక్కజొన్న ఆరబెట్టడం నేరం




ఓదెల ఏప్రిల్ 20,(మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రజలు, రైతులు రోడ్లపై వడ్లను,మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందని ఎవరు ధాన్యాన్ని మొక్కజొన్నలు ఆరబెట్ట వద్దని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ గుండ్లపల్లి నుంచి గుంపుల గూడెం వరకు,ఓదెల నుంచి కొలనూరు వరకు ఉన్న డబల్ రోడ్డు తో పాటు ఇతర రహదారులపై రైతులు వరి ధాన్యం,మొక్కజొన్న ఆరబెట్టవద్దని తెలిపారు.ఓదెల మండలంలోని 22 గ్రామాల రైతులు రహదారులపై వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం, సీడ్ మెల్ గడ్డిని రోడ్డుమీద వేయవద్దన్నారు.

వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం,వడ్లకుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. రైతులు తమ వ్యక్తిగత కల్లాల వద్ద ధాన్యం మొక్కజొన్న ఆరబెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై వడ్లను,మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం,సీడ్ మెల్ గడ్డిని రోడ్డుమీద పోసి రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాక ఈ కేసులకు 5 వేల రూపాయల జరిమానా విధిస్తామన్నారు.రోడ్లపై వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం, సీడ్ మెల్ గడ్డిని రోడ్డుమీద వేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే అ కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

పెద్దపల్లి,ఏప్రిల్-20 (మనం న్యూస్): జిల్లాలో ఓపెన్ స్కూల్10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఓపెన్ పదో తరగతి పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (972) మంది హాజరు కావాల్సి ఉండగా, (883) మంది హాజరు కాగా,(89) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.84%) హాజరు శాతం నమోదు కావడం జరిగింది అని, ఇంటర్మీడియట్ పరీక్షకు (1542) మంది హాజరు కావాల్సి ఉండగా (1402) మంది హాజరు కాగా,(140) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.63%)నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బి ఆర్ఎస్ జైత్ర యాత్రకు తరలిన పార్టీ శ్రేణులు




రామడుగు, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత కె సి ఆర్ పాల్గొనబోయే జగిత్యాల జైత్రయాత్రకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మండల నుండి తరలి వెళ్లారు. సోమవారం జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీలో తన అనుచరులతో బి ఆర్ ఎస్ పార్టీలో చేరబోయే సభకు కేసిఆర్ తో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే సభకు రామడుగు మండలం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని గుండి మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గ్రామ ఉప సర్పంచ్ సయ్యద్ ఫిరోజ్, వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్ తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన కేసీఆర్ తిరిగి అధికారం చేపట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తున్న పాలనకు ఈ సభ ద్వారా ప్రజలు తీర్పు ఇవ్వబోతారని వారు పేర్కొన్నారు.

# ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజురాబాద్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా మరియు చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. రైతు లకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు



కరీంనగర్ ఏప్రిల్ 20(మనం బ్యూరో)..ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



కాసిపేట, ఏప్రిల్ 20(మనంన్యూస్)కాసిపేట మండలం కొండాపూర్, తాటిగూడ గ్రామాలలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రదీప్ మాట్లాడుతూ, ప్రతి పేద అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆలస్యంగానైనా అందరికీ ఇళ్లు మంజూరవుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ మడావి వెంకటేష్, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, నాయకులు, ఏనుగు జనార్దన్ రెడ్డి, మైదం రమేష్, రాజమౌళి, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ ఏర్పాటైతే హుజురాబాద్ ప్రజల బతుకులు దుర్భరమే

**హుజూరాబాద్ డంప్ యార్డ్ పై బీజేపీ యుద్ధభేరీ...**

**నిరసనలు, రాస్తారోకోలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయం...**

**ఉద్యమ కార్యాచరణపై హుజూరాబాద్ నాయకులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ...**

**అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం కండి...**

**బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు...**



హుజురాబాద్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): హుజురాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలుసహా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సోమవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో భేటీ అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజురాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే ఆ పరిసరాల్లో నివసించే ప్రజల బతుకులు దుర్భరంగా మారతాయని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. డంపింగ్ యార్డు ఉంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, హుజురాబాద్ యువతకు పెళ్లి సంబంధాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. కరీంనగర్ డంపింగ్ యార్డుతో చుట్టుపక్కల ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశానని, అలాంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని అన్నారు. హుజురాబాద్ ప్రజల ఆందోళన సహేతుకమైన నేపథ్యంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. ఒక్కసారి ఉద్యమం ప్రారంభిస్తే... వెనకడుగు వేయొద్దని, సర్కార్ దిగొచ్చేదాకా వివిధ రూపాల్లో ఉధృతంగా పోరాడుతూనే ఉండాలని చెప్పారు. ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తాకే దాకా పోరాడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తానని హామీ ఇచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు, నాయకులు బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు హేళనగా మాట్లాడిన పట్టించుకోవాల్సిన అవసరం లేదని, మన పోరాటాలే వారికి జవాబు కావాలని అన్నారు. అనంతరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై బండి సంజయ్ చాలా సేపు చర్చించారు. ఏరోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలనే అంశంపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర పెద్దల వరకు కలిసి నిరసనను తెలియజేయాలని కోరారు. ఒకవైపు ప్రజాక్షేత్రంలో పోరాటాలను ఉధృతం చేస్తూనే మరోవైపు న్యాయ పోరాటానికి సైతం సిద్ధం కావాలని సూచించారు. హుజురాబాద్ లో మంగళవారం బీజేపీ ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. అనంతరం హుజురాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయాలని భావిస్తున్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫిజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి, విద్యాశాఖ కు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ గాంధీ చౌరస్తా లో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ... ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్పు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్పు మరియు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట నగర కార్యదర్శి నిరూప్, మున్నా, శశాంక్, ఆరిఫ్, రోహిత్, ఆఫ్రిది, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడలో పోషకాహారంపై అవగాహన







మెట్ పల్లి ఏప్రిల్ 20 ( మనం న్యూస్ ) ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా. సోమవారం పట్టణంలోని 9వ వార్డు సుల్తాన్ పుర అంగన్ వాడి సెంటర్ లో. పోషకాహారం పై గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, చిన్నపిల్లలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వా డి సెంటర్ లో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లల కల్లులకు, కిశోర బాలికలకు అందించే పోషకాహారం పై అవగాహన కల్పించామన్నారు. అంగన్వాడి సెంటర్ కు వచ్చే పిల్లలు నేర్చుకున్న రైమ్స్ ను, పాటలను, కథలను పిల్లల తల్లుల ముందు పిల్లలతో చెప్పించామన్నారు. అనంతరం పిల్లలకు అసైన్మెంట్ కార్డులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బొడ్ల వసుధ నగేష్, అంగన్ వాడి టీచర్ సఫియా బేగం, అంగన్వాడికి వచ్చే పిల్లలు, వారి తల్లులు తదితరులున్నారు.

## గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు



కరీంనగర్ ఏప్రిల్ 20(మనం బ్యూరో)..వందల ఏళ్ల కిందటే కుల, లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి.. తన బోధనలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బసవేశ్వరుడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చెప్పినట్లు విద్య ను నమ్ముకుని మనమంతా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, ఉన్నత అధికారులు, వీరశైవ లింగాయత్ ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాలమడుగు శంకరయ్య, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, లుక్క రాజేశం గాజుల స్వప్న కరుణాకర్ అంజయ్య ఆంజనేయులు, బాకం సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత




బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్) : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వంగల చక్రపాణి, కార్యదర్శి దామెర విజయ్, మాజీ అధ్యక్షుడు బాసబోయిన పోతరాజులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీఏ జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్ లో అధికారికంగా ఉన్నప్పటికీ కులగణనలో లేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉండే అగ్నికుల క్షత్రియ అనే జాబితాలో గంగపుత్రులను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ బీసీ ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మెట్టు సాయికుమార్లు స్పందించి తమ సంఘాన్ని గుల గణన జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో గంగపుత్ర కులస్తులందరూ రాష్ట్రవ్యాప్తంగా ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దామీర సదానందం, ప్రధాన కార్యదర్శి మాదరబోయిన మల్లేష్, కోశాధికారి పెద్దపల్లి రామస్వామి, మాజీ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగేందర్ కార్యవర్గ సభ్యులు జీదుల రాములు, మాదరపోయిన గోపాల్, ముద్రగడ వెంకటి, పెద్దపల్లి మల్లయ్య, గరిగె రాజ్ కుమార్, రాసకట్ల శంకర్, జీదుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ అభివృద్ధికి సహకరిస్తా

### -కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ ఏప్రిల్ 20(మనం న్యూస్).. కరీంనగర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలపై వివరణ ఇవ్వడానికి పాఠశాల ప్రతినిధుల బృందం ఆదివారం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు .ఈ బృందంలో కార్యదర్శులు ఎలగందుల సత్యనారాయణ, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర రణధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదల వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. శిశుమందిర్ పాఠశాలలు మెరుగైన విద్యతో పాటు సద్గుణాలు, సంస్కారాలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి ప్రశంసించారు. తాను కూడా శిశుమందిర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొంటూ, శిశుమందిర్ పాఠశాలల బలోపేతం దేశ నిర్మాణానికి శుభసూచకమని అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం




బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో ఐపిఈ మార్చ్ 2026 పరీక్షల లో కాలేజీ స్థాయి ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థిని విద్యార్థులకు సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆవునూరి అంజయ్య మాట్లాడుతూ కష్టపడితే ఫలితాలు ఇలా ఉంటాయని అన్నారు. రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉండాలని అత్యుత్తమ చదువు ఉంచుకొని చదవాలని విద్యార్థులకు సూచించారు. అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు సీల్డ్, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా తెలంగాణ మైనారిటీ ఇంటర్ విద్యార్థుల ప్రభంజనం



బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా నుండి బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో 2025-26 సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటినందుకు ఈ రోజు కళాశాల విద్యార్థులను మంచిర్యాల కలెక్టరేట్లో వారిని సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ , డి.యం.డబ్లు.ఓ. నీరటి రాజేశ్వరి , ఆర్.ఎల్.సి. ఆసిఫాబాద్,మంచిర్యాల జిల్లా షగుఫ్తా ఫిర్దౌస్ విజిలెన్స్ ఆఫీసర్ తహరుద్దీన్ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్ , మంచిర్యాల ప్రిన్సిపల్ సంధ్యా గారు, బెల్లంపల్లి ప్రిన్సిపల్ యం.డి. నీలు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. కలెక్టర్ విద్యార్థుల ప్రతిభను పొగుడుతూ ఇంకా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులతో మాట్లాడి, తల్లిదండ్రులను అభినందించారు. రాష్ట్రంలోనే రెండవ స్థానంలో మైనార్టీ విద్యార్థులు సాధించినందుకు గర్వకారణమని పొగడటం జరిగింది. ఈ ప్రతిభ అధ్యాపకుల మరియు ప్రిన్సిపల్స్ కృషి ఫలితమే అని వారిని అభినందించడం జరిగింది. మైనారిటీ గురుకులం(టెమ్రిస్)లో తమ పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించడం జరిగింది.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 20(మనం ప్రతినిధి ): సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరిండెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు -2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు -3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు - 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు -- 5 చొప్పున, ఆర్డీఓ వేములవాడకు -6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు -- 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి -11, గృహ నిర్మాణ శాఖకు -31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు -35 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము



భీమారం ఏప్రిల్ (20) : మండల కేంద్రములో,బిఆర్ ఎస్ కార్యకర్త పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అవడం ఎక్స్ రోడ్ లో, సోమవారం చెన్నూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు బిఆర్ ఎస్ జిల్లా నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూల. రాజిరెడ్డి ఆధ్వర్యంలో, మండల నాయకులతో,కలిసి పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ. భీమారం గ్రామంలో, బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త సుంకరి.గోపాల్ పై కాంగ్రెస్ నాయకులు (గుండాలు )చేసిన దాడి హత్యాయత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, భీమారం గ్రామ పంచాయతిలో జరిగిన నిధుల దుర్వినియోగం పై సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ ల ద్వారా ప్రశ్నించ్చినందుకు, అలాగే అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ లను పట్టుకోవడంలో,కాంగ్రెస్ వాళ్ళకి,సామాన్యులకు మధ్య అధికారులు వివక్ష చూపెట్టడం ఈ లాంటి సమయంలో,ఈ విషయాలన్నీ సోషల్ మీడియా లో, వైరల్ చేయడంతో,కొంత మంది కాంగ్రెస్ గుండాలు,కక్ష్య పూర్తిగా పన్నాగం చేసి ఇంటికి వచ్చి కిడ్నాప్ చేసుకొని అనుకున్న విదంగా అక్కడ ఇంకొంత మంది కలిసి దాడి చేయడం జరిగింది.స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నియోజకవర్గంలో, ప్రజలకు, అభివృద్ధి పనులు చేస్తానని, యువకులకు 45వేల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి పదవి వచ్చినంక మాట మార్చి అరాచకాలకు, గుండా రాజకీయాలకు నిలయంగా మారుస్తున్నావ్.

బాధితుడు గోపాల్ పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై హత్య యత్నం కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు చేపట్టాలని, లేదంటే భీమారం గ్రామంలో, రోడ్ పై బైటయిస్తాము,పోలీస్ స్టేషన్ ముందు ధర్నా లు చేస్తాము. డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మంత్రి వివేక్ చెన్నూర్ నియోజకవర్గం లో,అక్రమాలను,ప్రోత్సహిస్తూ,రౌడీ రాజకీయాలకు తెర లేపుతున్నవని, ఎన్నికలలో, ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నాలు చేయండి.కానీ అడ్డగోలుగా వర్గాలు సృష్టించి హత్య యత్నాలు రాజకీయాలకు స్వస్తి పలకండి. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ముందు ముందు ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని హేచ్చరించారు. ఈ సమావేశంలో,బిఆర్ ఎస్ నాయకులు వేముల. శ్రీకాంత్ గౌడ్, జనంపెల్లి. సమ్మయ్య, భూక్యా. రాజ్ కుమార్ నాయక్,జలంపెల్లి.తిరుపతి,రమేష్, గిరిధర్ రెడ్డి, ప్రణీత్ గౌడ్, రమేష్ గౌడ్,విశాల్,భీమేష్,సాయి కిరణ్,లాజర్,నాయబ్ చెన్నూర్ బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ లు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి,పది మంది అరెస్ట్

జైపూర్, ఏప్రిల్ :20 (మనం న్యూస్) : మండలంలోని టేకుమట్ల గ్రామ శివారులో డబ్బులు పందెంగా పెట్టి రహస్యంగా జూదం ఆడుతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.సోమవారం అందిన పక్కా సమాచారంతో స్థానిక ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుంచి రూ16,600 నగదుతో పాటు 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన వారిలో షేక్ సాదిక్ (23), గోనె పవన్ కళ్యాణ్ (25), బేధ శ్రీనివాస్ (48), భాస్కర్ల సుమన్ (33), గోదారి రాయలింగు (33), గోపగాని ఆకాష్ గౌడ్ (25), కమెర మహేష్ (29), సంకసర్ల తరుణ్ (27), గోనె యాదగిరి (24), మరియు కొండ రాకేశ్ (30) ఉన్నట్లు పేర్కొన్నారు.కాగా, పోలీసుల రాకను పసిగట్టిన గోనె రాజ బాపు, ఎండి. అక్బర్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకున్నారని ఎస్సై తెలిపారు. నిందితులందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు. గ్రామ పరిసరాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## అంబేద్కర్ భవన్ స్థలాన్ని కాపాడండి



బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్) : బెల్లంపల్లి అంబేద్కర్ ఫంక్షన్ హాల్ స్థలం ఆక్రమించి, అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యాపారపై చర్యలు తీసుకొని తక్షణమే ఖాళీ చేయించాలని, మధ్యలో ఆగిపోయిన అంబేద్కర్ ఫంక్షన్ హాల్ ను పూర్తి చేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ కు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, పట్టణ కోశాధికారి గోడిసెల శ్రీహరి, గౌరవ సలహాదారులు కామెర దుర్గయ్య, ముఖ్య సలహాదారులు దాసరి భానయ్య, బొంకురి రామచందర్, పట్టణ ఉపాధ్యక్షులు సుంకిత సమ్మయ్య, కృష్ణ పెల్లి రాజలింగు, బందెల మురళి, గోడిసెల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శిలు పైడిమల్ల చంద్రశేఖర్, నాతారి కిరణ్, గజ్జల రాంనాథ్, గౌరవ సభ్యులు ఎలుక ఆకాష్, పట్టి నవీన్, మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి రావాలంటే వారి పర్మిషన్ తీసుకోవాలట

వెల్గటూర్,ఏప్రిల్ 20(మనం): ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ పంచాయతీకి రావాలంటే అధికార పార్టీ నేతల అనుమతి తప్పనిసరి కావాలని అంటున్నారు.ఆ గ్రామ శాఖ నేత గుల్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం కుటుంబ సభ్యులు సోమవారం గ్రామ పంచాయతీకి సంబంధించి ఆర్థిక లావాదేవీల వివరాలు ఆర్టిఐ ద్వారా దరఖాస్తు చేయడానికి వచ్చిన జర్నలిస్ట్ ను గ్రామపంచాయతీకి ఎందుకు వచ్చావని, తమ అనుమతి లేనిదే గ్రామపంచాయతీకి రావద్దని, తాము చెప్పిందే వార్తలు రాయాలని మీ ఇష్టం ఉన్న వార్తలు రాయొద్దని, గ్రామపంచాయతీ కార్యదర్శి, జిపిఓ ముందు హల్చల్ చేయడం వారి అధికార దర్పానికి అద్దం పడుతుందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెలుసుకోవడం ప్రతి పౌరుని హక్కు అని సదరు నేతలకు తెలియడం లేదా వారి అజ్ఞానానికి నిదర్శనమా అని విమర్శలు గుప్పిస్తున్నారు గ్రామస్తులు, చట్టాలపై అవగాహన లేని నేతల తీరుతో పార్టీ పేరు మసక బారుతుందని ఇప్పటికైనా ఇలాంటి నేతల తీరుపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

నెన్నెల,ఏప్రిల్ 20(మనంన్యూస్): మండలంలోని నెన్నెల గ్రామ పరిధిలోని దుబ్బపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు, గ్రామ సర్పంచ్ శ్రీ ఇబ్రహీం గారు ముఖ్య అతిథులుగా పాల్గొని కరపత్రం, పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు రోజురోజుకూ మెరుగవుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థుల అడ్మిషన్లు పెరగడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ఇబ్రహీం గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో విద్యకు ముఖ్యమైన స్థానం ఉందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామస్థులంతా సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన సదుపాయాల కల్పనకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మధుమోహన్ గారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున గారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్



కరీంనగర్ రూరల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్) బీ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో గల మల్కాపూర్ లో సోమవారం  వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సందర్శించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ వరి ధ్యానం కొనుగోలు కేంద్రంను ప్రారంభించి.రైతు పండించిన ధ్యానం తూకం వేశారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన వసతి...సౌకర్యాలను తనిఖీ చేసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో అధికారులకు పలు సూచనలు చేశారు.వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఆకతాయిల హల్చల్

**-పాఠశాల గదిలోని విద్యా బోధన సామాగ్రి ధ్వంసం**



జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి ఆకతాయిలు హల్చల్ చేశారు. పాఠశాల తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో ఉన్న సామాగ్రి తో పాటు టీచింగ్ మెటీరియల్ ను ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన సిబ్బంది తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో సామాగ్రి ధ్వంసం అయి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. కొంత మంది గుర్తుతెలియని యువకులు గంజాయి మత్తులో ఈ అరాచకం సృష్టించి ఉంటారని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే టీచింగ్ మెటీరియల్ ధ్వంసం చేశారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు.

# మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ప్రింట్ మీడియా అనివర్సరీ సంబరాలు

మెట్ పల్లి  ఏప్రిల్  20 (మనం న్యూస్ ) పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే ( ఐజేయు ). మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియ అనివర్సరీ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్, గౌర వ సలహాదారు దాసం కిషన్, విలేకరులు ఆగ సురేష్, పింజారి శివ, మక్సుద్, సోహెల్, హైమద్, జంగం విజయ్, బాసెట్టి హరీష్, ఏషవేణి గణేష్ లు కేక్ కట్ చేసు కుని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియాకు చెందిన ఈ కార్యవర్గం ఏర్పడి సంవత్సరం పూర్తి కావడం తో ఈ సంబరాలు జరుపుకున్నట్లు వారు తెలిపారు.



# నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ ఏప్రిల్ 20(మనం న్యూస్):వేములవాడ రూరల్ మండలం వెంకటం పల్లి, మర్రిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతో ముందుకు పోతున్నామని తెలిపారు.. ఆడతల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా ప్రతి పేదవానికి స్వంత ఇంటికల నెరవేర్చాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. గృహప్రవేశ సమయంలో లబ్ధిదారుల ఇంటికి వచ్చి ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.. ఒకే దశలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.. మొన్నటి రోజు ఎకరం వరకు రైతు భరోసా పంపిణీ చేసినమని నేను కాటారంలో జరిగే సభ ద్వారా మరోసారి రైతు భరోసాన్నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు..



కరీంనగర్ ఏప్రిల్ 20(మనం బ్యూరో)..మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుమారుడు గంగుల హరిహరన్ సాయి - దీక్ష ల వివాహ్ వేడుక ఈనెల 26వ తేదీన జరగనున్న సందర్భంగా సోమవారం గంగుల కమలాకర్  కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి  బండి సంజయ్ ని కరీంనగర్లోనీ వారి నివాసం లో  మర్యాదపూర్వకంగా కలిసి. వివాహ్ పత్రికను అందజేసి ఆహ్వానించారు.

# కుక్కల దాడిలో మూడేళ్ల బాలిక మృతి

సుల్తానాబాద్ ఏప్రిల్ 20 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుంచి ఓ ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు ఒక దంపతులు తమ చిన్నారితో కలిసి కాట్నపల్లికి వలస వచ్చారు. దినసరి కూలీ పనుల నిమిత్తం గ్రామంలో నివసిస్తున్న ఈ కుటుంబం జీవనం సాగిస్తున్న సమయంలో అనుకోని విషాదం సంభవించింది. ఇంటి ముందు అమాయకంగా ఆడుకుంటున్న మూడు సంవత్సరాల చిన్నారి దివ్యా బెహ్రాపై అకస్మాత్తుగా వీధి కుక్కలు దాడి చేశాయి. ఒక్కసారిగా గుంపుగా దూసుకొచ్చిన కుక్కలు చిన్నారిని నోట కరుచుకొని సమీప పొలాల్లోకి ఈడ్చుకెళ్లాయి. అక్కడ ఆమెపై దారుణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటనలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది.ఈ దారుణ ఘటన గ్రామంలో కలకలం రేపింది. చిన్నారి మృతితో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గ్రామంలో వీధి కుక్కల సమస్య రోజు రోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన గ్రామస్తులు, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వీధి కుక్కల బెడదను నియంత్రించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

కరీంనగర్ ఏప్రిల్ 20 ( మనం బ్యూరో)..సాహిత్య రంగంలో అనేక స్వీయ అనుభవం,కవితా,రచనలపై ఆయనకున్న పట్టుదల ఎంతో శ్లాఘనీయమైనదని,సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రేకుర్తి వాస్తవ్యులు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మలయశ్రీ చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూవామపక్ష,అభ్యుదయ వాదిగా,కవితా రచనల పట్ల ఆసక్తితో అందులో అనేక మెళకువలు నేర్చుకొని,మానవాలి ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లను అవగాహన చేసుకొని,వాటిని అధ్యయనం చేసి ఎన్నో రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించిన రచయిత అని,కులాల,మతాల,మానవత్వానికి సంబంధించిన అంతర్లీన అంశాలపై ఎన్నో ,ఎన్నెన్నో కవితలు,సామెతలు వ్రాసారని,మానవతా వాదిగా దోపిడీ రహిత పరిపాలన కొనసాగాలని,అంతరాలు లేని సమాజం కావాలని కోరుకునే వారని, 30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన సామెతలు - హేతువాదం అనే పుస్తకాన్ని నాకు అంకితం చేయడం అత్యంత



గొప్ప అవకాశంగా భావిస్తున్నానని,డాక్టర్ మలయశ్రీ కవిగా,రచయితగా,హేతువాదిగా,వామపక్ష అభ్యుదయ వాదిగా నీతి,నిజాయితీగా ఎంతో ఉన్నతమైన విలువలతో కూడా జీవితాన్ని గడిపారని, సాహిత్య రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేందుకు నావంతుగా కృషి చేస్తానని, ఎల్ ఎం డి లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేధో వికలాంగుల పాఠశాలలో మలయశ్రీ రచనలపై ఓ కార్యక్రమం నిర్వహిస్తామని,అలాంటి మహనీయుని జీవిత లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం వారు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు,సిపిఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి: ఏప్రిల్ 20 (మనం న్యూస్) : దశాబ్దాల కాలంగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న పేదల ఆశలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీమూర్తి శ్రీనివాస్ అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు సోమవారం పండుగ వాతావరణంలో గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష రెడ్డి మాట్లాడుతూ పేదల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం అభినందనీయమని చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సర్పంచ్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఇందిరమ్మ లబ్ధిదారులు



ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్,వార్డు సభ్యులు గిరబోయిన రవి, నాంపల్లి శిరీష సురేష్,ఆలయ డైరెక్టర్ గందే రాజయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ శ్రీముర్తి రాజు, పలువురు వార్డు సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు

ధర్మపురి మనం న్యూస్ : సోమవారం రోజున స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు తొలుత లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మండల కేంద్రంలోని నంది చౌక్ దగ్గర కేక కోసి మిఠాయిలు పంచారు కొప్పుల ఈశ్వర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ , ధర్మపురి మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్ , పట్టణ కన్వీనర్ బండారి రంజిత్ నాయకులు ఓడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలువేరి శ్యాంసుందర్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, చిర్నేని నర్సయ్య,బండారి అశోక్,చుక్క రవి,బాకీ శేఖర్,గుగ్రాల సుధాకర్,మురికి శ్రీనివాస్,అనంతుల విజయలక్ష్మి,ఎండీ షమీమా,తరాల కార్తీక్,సయ్యద్ ఆసిఫ్,జెట్టి రాజన్న, ఆనందాసు శ్రీనివాస్, స్తంభంకాడి మహేష్,నక్క రాజేందర్, ముత్తినేని లక్ష్మణ్,మామిడి శ్రీనివాస్ ,అక్కనపెల్లి సురేందర్, చల్ల రవి,కాశెట్టి విజయ్,కుక్కల గంగారెడ్డి, కాశవేని



శ్రీనివాస్,అనంతుల లక్ష్మణ్, రాజిరెడ్డి, మొలుగూరి రాజన్న,అంబటి లక్ష్మణ్,నూనె సాయి ,మామిడి శివసాయి, జీధుల గంగన్న, ఈర్ల మొండయ్య, మల్లేష్, జగన్,ఆకుల రాజేష్,షెకెల్లి సాయి,రాహుల్,శివ,రాజేశం,సురేష్, యశ్వంత్,మున్నా,నరేందర్ తదితరులు పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నేరెళ్ల మహేందర్ గౌడ్



హుజురాబాద్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల మహేందర్ గౌడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. నేరెళ్ల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడు. గతంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా పనిచేశాడు. మహేందర్ గౌడ్ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించింది. అధికార ప్రతినిధిగా తనను నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మహేందర్ గౌడ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

కరీంనగర్ ఏప్రిల్ 20(మనం న్యూస్)..నగరపాలక సంస్థ ప్రజావాణీ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం రోజు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రజా వాణీ జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజా వాణీ మొత్తం 22 దరఖాస్తులు రాగా... ఇందులో ఇంజనీరింగ్ 6, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 6, చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# సింగరేణి ఆదేశాలతో ఎస్టిపిపి ఉచిత వైద్య శిబిరం

జైపూర్, ఏప్రిల్ :20 (మనం న్యూస్): జైపూర్ మండలం ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సింగరేణి ఆదేశాల మేరకు ఎస్టిపిపి యాజమాన్యం సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ, ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ముందస్తు నివారణ చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్లాంట్ వైద్యాధికారి డా కే పవన్ శిబిరానికి వచ్చిన మహిళలు, వృద్ధులు ఇతర రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్య సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్‌ను ప్రారంభించిన సిఐ







జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): పాఠశాలలకు, కళాశాలలకు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ డాన్స్ క్యాంపును జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం సిఐ రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ సినిమా రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులు బావులలో ఈతలకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మొబైల్ ఫోన్స్ ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్, స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, సాయిని రవి, సుంకరి రమేష్, దిడ్డి రాము, గడ్డం దిక్షీత్, వడ్లకొండ రమేష్,పాతకాల ప్రవీణ్,ఇమ్మడి సతీష్,మంద వేణు,దొడ్డే సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాటారం సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 20 ( మనం న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని నియోజవర్గ వర్గంలోని కాటారం నిర్వహించనున్న సభకు హాజరయ్యేందుకు స్థానికంగా పార్టీ శ్రేణులు భారీగా బయలుదేరారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాటారం సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సభలో పార్టీ కీలక నేతలు పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రసంగించనున్నట్లు తెలిపారు.గ్రామాల నుంచి యువత, మహిళలు,కార్యకర్తలు ఉత్సాహంగా సభకు తరలివెళ్తుండడం గమనార్హం.పెద్ద ఎత్తున వాహనాల ర్యాలీలతో కాటారంవైపు కాంగ్రెస్ శ్రేణులు .సభకు బయలుదేరిన వారిలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజనవేణ సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. డి. మునీర్, సర్పంచ్ లు బంగారి రమేష్, పోశాల శైలజ సదానందం గౌడ్,అరెల్లి రమేష్, గౌడ్.మిట్టపల్లి కొమురయ్య, మామిడి లత అశోక్,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివ రామకృష్ణ, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ జైత్రయాత్రకు తరలిన పార్టీ శ్రేణులు

గంగాధర, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత కె సి ఆర్ పాల్గొనబోయే జగిత్యాల జైత్రయాత్రకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మండల నుండి తరలి వెళ్లారు. సోమవారం జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీలో తన అనుచరులతో బి ఆర్ ఎస్ పార్టీలో చేరబోయే సభకు కేసిఆర్ తో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే సభకు గంగాధర మండలం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని ఉప్పర మల్యాల మాజీ సర్పంచ్ బొల్లాడి మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన కేసీఆర్ తిరిగి అధికారం చేపట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తున్న పాలనకు ఈ సభ ద్వారా ప్రజలు తీర్పు ఇవ్వబోతారని వారు పేర్కొన్నారు.



## ఎన్‌టిపిసికి ఎంపికైన ఉత్తమ అధికారికి ఆత్మీయ వీడుకోలు



జైపూర్, ఏప్రిల్ :20 (మనం న్యూస్):జైపూర్ మండల కేంద్రంలోని ఎస్‌టిపిపి పరిపాలనా భవనంలో సి అండ్ ఐ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. భార్గవ్‌ని అధికారులు, ఉద్యోగులు సోమవారం ఘనంగా ఆత్మీయ సన్మానం, వీడ్కోలు పలికారు.ఇటీవల ఎన్టీపీసీలో డిప్యూటీ మేనేజర్ ఎంపికైన భార్గవ్ సేవలను కొనియాడుతూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈడీ సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2013 నుండి దాదాపు 12 ఏళ్ల పాటు భార్గవ్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎందరికో ఆదర్శమని, ముఖ్యంగా కీలక సమయాల్లో ప్లాంట్ నిర్వహణలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని ప్రశంసించారు. 2022లో 'ఉత్తమ అధికారి' అవార్డు గ్రహీత అయిన భార్గవ్ ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ, తోటి ఉద్యోగులు తమ పని అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగాల మధ్య ఆయనను ఘనంగా సత్కరించారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



సైదాపూర్ ఏప్రిల్ 20(మనం న్యూస్): వెన్కేపల్లి,గుజ్జులపల్లి, సోమారం,గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ ఛైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఏపిఎం సిహెచ్ తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ నాదెండ్ల రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మాదం శ్రావణి, కందుల అనిత, మునిపాల సునీత, ఉప సర్పంచ్ గోపగోని నవీన్, మహిళా సంఘం వివో లు,ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులకు రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారం ద్వారా అవగాహన



గంగాధర, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): రైతు సోదరులకు రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలచే సాయిల్ హెల్త్ వాలంటీర్స్ రైతు సోదరులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సోమవారం గంగాధర రైతు వేదికలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా 2వ విడత రైతు భరోసా నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, అధికంగా యూరియా వాడటం వలన వచ్చే నష్టాలను, పంట మోడులను కాల్చడం వలన జరిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, సాయిల్ హెల్త్ వాలంటీర్స్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో బాలల హక్కులపై అవగాహనా సదస్సు

కోరుట్ల ఏప్రిల్ 20 (మనం న్యూస్) : కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ద్యాగ గంగాధర్ అధ్యక్షతన బాలల హక్కులు మరియు సంబంధిత చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఐసీడీఎస్ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సదస్సులో బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధ చట్టంపై పాల్గొన్న వారికి సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నపూర్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్షా సమావేశం



రామగుండం, ఏప్రిల్ 20 (మనం న్యూస్): రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సూచించారు. సోమవారం రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్‌లో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... తెలంగాణకు యూరియా ప్రధాన సరఫరాదారుగా ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుండి ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఆలస్యం లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, నిల్వలు, సరఫరాలో సమన్వయం పాటించాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్లాంట్‌ను సందర్శించి, యూరియా ఉత్పత్తి ప్రక్రియను ఫీల్డ్ స్థాయిలో పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యం, యంత్రాల పనితీరు, నిల్వలు వంటి అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్లాంట్ యూనిట్ హెడ్ జిందాల్, ప్రొడక్షన్ హెడ్ సహా, టెక్నికల్ సర్వీసెస్ హెడ్ డి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్): మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుధ బోయిన గంగారం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో పరిణితి చెందిన నాయకుడిగా, సమర్థ పరిపాలకుడిగా పేరుగాంచారని కొనియాడారు. ఆధునిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే దూరదృష్టి గల నాయకుడిగా, తన అనుభవం మరియు విలువలతో యువతరానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో కూడా సమర్థంగా వ్యవహరించి అద్భుత ఫలితాలు సాధించగల నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం కృషి చేసే అలుపెరగని నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చౌదారపు శ్రీను, ఉపాధ్యక్షుడు మిరియాల రాజన్న, ప్రధాన కార్యదర్శి రాణవేణి నరేష్‌తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే సుదీర్ఘకాలంగా పార్టీలో సేవలందిస్తున్న సుధ బోయిన గంగారాంను పలువురు అభినందించారు.

# హనుమాన్ స్వాములకు అడ్డంకులా...?



ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి దేవాలయం, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలపై వివాదం చెలరేగి స్థానికంగా ఉద్రిక్తతలకు దారి తీసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమాన్ స్వాములు గత కొన్ని ఏళ్లుగా మాలలు ధరించి పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా తాత్కాలికంగా కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వ్యవహారంలో గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోక్యం చేసుకుని, పాఠశాల ఆవరణలో స్వాములు ఉండకూడదని హెచ్చరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వాములు ఖాళీ చేయకుంటే అవసరమైతే తాళం వేస్తానని, అక్కడ కొనసాగితే ఇతర మతాలకు సంబంధించిన నిర్మాణాలు జరుగుతాయని వ్యాఖ్యానించినట్లు స్వాములు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. తమకు ఏళ్లుగా కొనసాగుతున్న మతాచారాలను అడ్డుకోవడం అన్యాయమని హనుమాన్ స్వాములు వాపోతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సంప్రదాయ కార్యక్రమాలను అడ్డుకోవడం సరైంది కాదని మరికొందరు అంటున్నారు. చట్టపరంగా బెదిరింపులు, మతపరమైన భావాలను దెబ్బతీయడం వంటి అంశాలు సీరియస్‌గా పరిగణించబడే అవకాశం ఉన్నందున, బాధితులు పోలీసులను ఆశ్రయించే అవకాశం ఉంది. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు, అన్ని వర్గాల భావాలను గౌరవిస్తూ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రం ప్రారంభం




ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సర్పంచ్ దార సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ... వేసవి కాలం నేపథ్యంలో భూ సమస్యలు, వివిధ కారణాలతో తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ మధ్యాహ్న సమయంలో అత్యవసరం అనుకుంటే తప్ప బయటకి రాకూడదని అన్నారు. చలివేంద్రాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగన్‌వాడి పిల్లలకు పర్సనల్ హైజిన్, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన






మెట్ పల్లి ఏప్రిల్ 20 ( మనం న్యూస్ ) అంగన్ వాడి కి వచ్చే పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై. సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజ ర్ సెమిం సుల్తానా అవగాహన కల్పించారు. మండలంలోని చెర్ల కొండాపూర్, మరియు రాజేశ్వర్ రా వు పేట గ్రామాలలో గల అంగన్ వాడి కేంద్రాలలో పోషన్ పక్వాడ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ బాలింత లకు, కిశోర బాలికలకు పౌష్టికాహార ప్రాముఖ్యత మరియు పర్సనల్ హైజిన్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరా భ్యాసములు, ప్రీ స్కూల్ గ్రాడ్యు యేషన్ డే లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల కొండాపూర్ గ్రామ సర్పంచ్ లాస్య ఆనంద్, గ్రామస్థులు కాట శ్రీధర్, ఏపూరి రాజ్ కుమార్, ఆశా వర్కర్ లు, అంగన్వాడీ టీచర్ లు సుమలత, రజిత, ఆయాలు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

ఎలిగేడు/పెద్దపల్లి ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి ): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ తన జైత్రయాత్రను ప్రారంభించేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎలిగేడు మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ. భవిష్యత్తులో రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాపూర్ సర్పంచ్ బాపయ్య బిఆర్ఎస్ మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు బాసంపల్లి వినోద్, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, బాసంపెల్లి రాజేశం, బోయిన్ , న్యాతరిపోచాలు, సత్యం, కవ్వంపల్లి నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ చిత్రపటం పట్టకున్న చిన్నారి... బస్సు ఆపిన కేసీఆర్



జగిత్యాల ఏప్రిల్ 20( మనం ప్రతినిధి ): జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కే సి ఆర్ అశ్రీవదా సభకు విచ్చేయుచున్న బస్సుకు ఎదురుగా కెసిఆర్ చిత్రపటం పట్టకున్న చిన్నారి కేసీఆర్ పై అభిమానం చాటుకున్న చిన్నారి సులక్షణ రావు స్వాగతం పలుకగా చిన్నారిని చూసి ముగ్దడైన కేసీఆర్ బస్సును అపి కేసీఆర్ చిన్నారికి ప్రేమతో ముద్దు ఇచ్చిన సంఘటన తో అహుతులలో ఆనంద్దాన్ని నెలకొల్పింది.

## ఇంటి స్థలాలకు భూమి కేటాయించాలి




కాసిపేట, ఏప్రిల్ 20(మనంన్యూస్)కాసిపేట మండలం సోమగూడెం కే పంచాయతీ కేంద్రం లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న భూమి పేదల ఇంటి స్థలాలకు కేటాయించాలని మాజీ ఉప సర్పంచ్ కనుకుల రాకేష్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు. సింగరేణి కేకే ఓసి లో ముంపు భూమికి పరిహారం పొంది, అదే భూమిని స్థానికులు కొంత మంది ప్లాట్ లుగా చేసి అమాయకులను మోసం చేస్తూ అమ్మకాలు చేపడుతున్నారని, అలాంటి చర్యలను నివారించి, భూమి స్వాదీనం వేడుకుని పేదలకు ఇంటి స్థలాలకు కేటాయించాలని అధికారులను కోరుతూ వినతి పత్రం అందించినట్టు తెలియచేశారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి ఆదివారం సాయంత్రం మృతి చెందగా సోమవారం మృతుడి స్వగ్రామమైన ముత్తారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్న జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డిలు మృతుడు నారాయణరెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక సోదాలు



గంగాధర, ఏప్రిల్ 20, ( మనం న్యూస్ ): గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భూ క్రయ విక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల జరిగిన భూమి రిజిస్ట్రేషన్లు, ఫీజుల లావాదేవీలు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసరించిన విధానాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం నిర్వహించిన ఆకస్మిక సోదాల నేపథ్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన వ్యవహారాలపై పూర్తి వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. విజిలెన్స్ దర్యాప్తు పూర్తి అయ్యేవరకు మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.

## మాజీ ఎమ్మెల్యేలకి, ఎంపీలకి పెన్షన్ రద్దుచేసి నిరుద్యోగ యువతకి పెన్షన్ అందించాలి



బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్) : మాజీ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు పెన్షన్ రద్దుచేసి నిరుద్యోగ యువతకి 5000 రూపాయల పెన్షన్ అందించాలని కోరుతూ సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కు కాంగ్రెస్ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. దేశంలో నిరుద్యోగ యువత పోటీ పరీక్షలు రద్దుచేసి, ఉచితంగా నిరుద్యోగ యువత కి ఉద్యోగం ఇవ్వాలని, మాజీ ఎమ్మెల్యే, ఎంపీలకి ఇచ్చే పెన్షన్ రద్దు ద్వారా ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయల ఆదా అవుతుందని, నిరుద్యోగ యువతకి 5,000 అందించాలని కోరారు.

## 15వ వార్డు టేకుల బస్సు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్



బెల్లంపల్లి, ఏప్రిల్ 20,(మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని 15 అవార్డు టేకులబస్తి అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడ్ నిర్వహించారు. కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత పాల్గొని మాట్లాడారు పోషణ ఆహారం గురించి తల్లులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు డాక్టర్ శిరీష, ఏఎన్ఎం సరితలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రభావతి, టీచర్ ఏ పద్మ, ఆయా కమల, అంగన్వాడి కేంద్ర పరిధిలోని తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎల్ఐసి ఏజెంట్లు

జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): జమ్మికుంట పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ శ్రీనివాస్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎల్ఐసి ఏజెంట్లు అన్నారు. లియాఫీ కరీంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ బోయినపెల్లి ప్రభాకర్ రావు తోపాటు పలువురు ఎల్ఐసి ఏజెంట్లు సోమవారం శ్రీనివాస్ పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ... జమ్మికుంటలో టైలరింగ్ గా విశేషమైన అనుభవం గడించి, ఎంతో మంది ఎల్ఐసి ఏజెంట్లకు ప్రేరణ కలిగించిన శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని అన్నారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లియాఫీ డివిజన్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఒగ్గు కుమారస్వామి, లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు ముకిరాల సంపత్ రావు, కార్యదర్శి మునిగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, బ్రాంచ్ పిఎస్ టి లు, నాయకులు, ఎల్ఐసి ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మిఠాయిల పంపిణీ..

రామడుగు ఏప్రిల్ 20(మనం న్యూస్).. రామడుగు మండలం వెదుర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు మిఠాయిలు బిస్కెట్ ప్యాకెట్లను వంచ వైష్ణవి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ ప్రతినిధి న రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వినాయక రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు రాజిరెడ్డి ,అంగన్వాడి టీచర్లు భాగ్యరాణి ,పద్మ మరియు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్



బుగ్గారం, ఏప్రిల్ 20(మనం న్యూస్): మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ బుగ్గారం మండల అధ్యక్షులు వేముల సుభాష్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బుగ్గారం మండల కేంద్రం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని సుభాష్ విమర్శించారు. అభివృద్ధిని విస్మరించిన నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. రాష్ట్రంలో హస్తం పార్టీ అధికారంలోకి రాగానే మార్పు కనిపిస్తోందని, మండల అభివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.

**ప్రెస్ మీట్‌లో ఆయన ప్రస్తావించిన ప్రధాన అంశాలు:**

కార్యాలయాల అభివృద్ధి: మండల కేంద్రంలోని ఎంఆర్ఓ ,ఎంపీడీవో కార్యాలయాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ఎటువంటి రాజీ లేకుండా ప్రభుత్వం కృషి చేస్తోంది.

రోడ్డు నిర్మాణం: ప్రజల సౌకర్యార్థం గంగాపూర్ నుంచి బుగ్గారం వరకు గల రహదారిని నిర్మించారు.

సంక్షేమ పథకాలు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు.

అవినీతి రహిత పాలన: సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ మంజూరు విషయంలో ఎక్కడా అవినీతికి తావులేకుండా, పూర్తి పారదర్శకతతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ సర్పంచ్ లు నీలం నందిని సంతోష్, గాదె మహేష్, జంగా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు కొండపల్లి సంతోష్ రావు, బత్తుల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, కస్తూరి మల్లేష్, రెంటం శ్రీధర్, మహేష్ , సమీద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు తరలిన ప్రజలు



జైపూర్, ఏప్రిల్: 20 ( మనం న్యూస్): కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు జైపూర్ మండలం నుండి ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. సోమవారం ఇందారం, శెట్టిపల్లి గ్రామాల నుండి మహిళలు అత్యధిక సంఖ్యలో బస్సుల ద్వారా సభకు బయలుదేరి వెళ్లారు. ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజొద్దీన్, శెట్టిపల్లి సర్పంచ్ జాగటి సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ జన సమీకరణలో నాయకులు తదితరులు పాల్గొని కార్యకర్తలను సమన్వయం చేశారు. "జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్" అనే నినాదాలతో హోరెత్తిస్తూ రైతులు, యువకులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ చలో కాటారం కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు వెళ్లారు.

## గుర్తింపు లేని పాఠశాలపై చర్యలు

రాయికల్, ఏప్రిల్ 20(మనం న్యూస్) : రాయికల్ పట్టణంలో కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల పై మండల విద్యాధికారి ఆ పాఠశాలను ఈరోజు మూసివేయించారు . గుర్తింపు లేకుండా చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిసి ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, గత విద్యాసంవత్సరం వరకు రాయికల్‌లో నిర్వహించబడిన కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రస్తుత విద్యాసంవత్సరానికి రామాజిపేట్ గ్రామంలో అధికారిక గుర్తింపుతో కొనసాగుతోంది. అయితే అదే పాఠశాల పాత భవనాన్ని ఉపయోగించి రాయికల్‌లో మళ్లీ కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల గా కొంతమంది నిర్వాహకులు అనధికారంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చింది. ఈ పాఠశాలలో సుమారు 25 మంది నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు బోధన జరుగుతున్నట్లు పరిశీలనలో తేలింది. సరైన అనుమతులు, గుర్తింపు లేకుండా పాఠశాల నడపడం విద్యా నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి పాఠశాలను తనిఖీ చేసి, తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. అనంతరం ఆ పాఠశాల కార్యకలాపాలను నిలిపివేయించి, చిన్నారుల భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, గుర్తింపు లేని పాఠశాలలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాలను కాపాడటంతో పాటు, చిన్నారుల విద్యలో ఎలాంటి లోపాలు రాకుండా ఉండేందుకు విద్యాశాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

## కోరుట్ల గడి బురుజుల స్థలాలపై వేసిన విఎల్టీలను రద్దు చేసి, కమీషనర్‌ను సస్పెండ్ చేయాలని నిరసన దీక్షలు



కోరుట్ల ఏప్రిల్ 20 (మనం న్యూస్ ) : కోరుట్ల నియోజకవర్గం పట్టణంలోని గడి బురుజులు (గ్రామకంఠ / అబాది) స్థలాలపై వేసిన విఎల్టీలను రద్దు చేసి, కమీషనర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు మంగళవారం రోజున పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరసన దీక్షలను విజయవంతం చేయాలని అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సి. ప్రభాకర్ భవన్‌లో జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొని గడి బురుజుల భవిష్యత్తుపై చర్చించారు. సమావేశంలో ప్రధానంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. గడి బురుజుల పరిధిలోని ఖాళీ భూములకు ఇచ్చిన వాకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (వీఎల్టీ)ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం నుంచి నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. అదే విధంగా, గడి బురుజుల ఖాళీ స్థలాలను భూ అక్రమార్కుల నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూములను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. కూరగాయల మార్కెట్, పార్కు వంటి ప్రజా అవసరాల కోసం వినియోగించడంతో పాటు, ఇప్పటికే అక్కడ ఉన్న మైసమ్మ తల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే కోనేరును పునరుద్ధరించి, ఈ ప్రాంతంలోని పురాతన చారిత్రక కట్టడాలను సంరక్షించాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, చింతా భూమేశ్వర్, ఎం డి ముజీబుర్ రెహమాన్, సుతారి రాములు, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, కుంచెం శంకర్, శనిగారపు రాజేష్, పోతని సత్యం, న్యాయవాది బర్ల సంతోష్, గణేష్, వికాస్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం.. వారి బంగారు భవిష్యత్తుకు సహకరిద్దాం




కోరుట్ల, ఏప్రిల్ 20, 2026: బాల్య వివాహాల నివారణ బాలల హక్కుల పరిరక్షణకై కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, మాదాపూర్, మోహనరావుపేట, పైడిమడుగు, అయిలాపూర్, గుమ్లాపూర్ గ్రామాల్లో భారీ అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

అవగాహన: బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం మానవ అక్రమ రవాణా నిరోధంపై ప్రజలకు, విద్యార్థులకు నిపుణులు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే బాలికలకు అంగన్‌వాడీ ద్వారా అందే సేవల గురించి వివరించారు.

కమిటీల ఏర్పాటు: ఈ కార్యక్రమంలో భాగంగా అత్యంత ముఖ్యమైన గ్రామ స్థాయి బాలల రక్షణ కమిటీలను అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థను అడ్డుకోవడానికి మొదటి రక్షణ కవచంగా పనిచేస్తాయి.

భాగస్వామ్యం: స్థానిక సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లు, యువత విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బాలల రక్షణ కోసం కొత్తగా ఏర్పాటైన ఈ కమిటీలు తక్షణమే పర్యవేక్షణను ప్రారంభిస్తాయని యంత్రాంగం స్పష్టం చేసింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు ఆటపాటలకు ఎంతో అవకాశం ఉంటుంది

కోరుట్ల 20 (మనం న్యూస్) : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని కథలాపూర్ మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, విదార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు , దుస్తులు అందజేస్తామని తెలిపారు. పాటు ఐఎఫ్ పి లా ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత గూర్చి వివరించారు. కార్యక్రమంలో సీరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాలు లోకిని శ్రీనివాస్, వసంత ఉపాధ్యాయులు వనతడుపుల రవికుమార్, చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

